www.vishalabharati.com
epaper:vishalabharati.com

శుక్రవారం, హైదరాబాద్
03 నవంబర్ 2023

# విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక



## ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి సోమవంశ (సారా) క్షత్రియుల మద్దతు
3



షాద్ నగర్ బీజేపీ అభ్యర్థిగా
### అందె బాబయ్య

షాద్ నగర్ బీజేపీ అభ్యర్థిగా అందె బాబయ్యను అధిష్టానం ఎంపిక చేసింది. గురువారం విడుదల చేసిన బీజేపీ మూడవ విడత జాబితాలో షాద్ నగర్ బీజేపీ అభ్యర్థిగా సీనియర్ రాజకీయ నాయకుడు,ముదిరాజ్ బిడ్డ అందె బాబయ్యను
3



ప్రో.తుమ్మ కృష్ణ రావు గొప్ప
### అడ్మినిస్ట్రేటర్, విద్యార్థుల ఉద్యోగుల నేస్తం

ప్రో.తుమ్మ కృష్ణ రావు గొప్ప అడ్మినిస్ట్రేటర్ విద్యార్థుల ఉద్యోగుల నేస్తం అని ఓయూ మాజీ వీసీ ప్రో.శిరందాస్. రామచంద్రం అన్నారు. మహాత్మ గాంధీ యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్, ఓయూ మాజీ ఓఎస్డీ ప్రో.తుమ్మ కృష్ణ రావు
3



### ఎట్టికైనా మట్టికైనా మనోడే కావాలి

- మనకున్న ప్రేమ తెలంగాణపై ఢిల్లీ నాయకులకుంటదా.
- కేసీఆర్ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం.
- ఎన్నికల ప్రచారంలో అంజయ్యయాదవ్.

4



# కక్ష సాధింపులో భాగమే ఐటీ సోదాలు

## బండి రమేష్ ఆరోపణలు

కాంగ్రెస్ అధికారం లోకిరాగానే బీఆర్ఎస్ నేతల ఆస్తులు పై విచారణ
యాగం ఎవరి కోసం? సీఎం కెసిఆర్ పై ఫైర్

**కూకట్ పల్లి,విశాలభారతి:**

తెలంగాణ రాష్ట్రము లో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కూకట్పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ స్పష్టం చేశారు. రెండు పర్యాయాలు రాష్ట్రాన్ని పాలించిన టిఆర్ఎస్ పై ప్రజలు అసంతృప్తిలో ఉన్నారని ఆయన వివరించారు.టిఆర్ఎస్ అధికారంలో సీఎం కేసీఆర్ మంత్రులు ఎమ్మెల్యేలు వేల కోట్లు దోచుకుని, ఆర్థికంగా స్థిరపడ్డారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎంతో పాటు మంత్రులు,ఎమ్మెల్యేల ఆస్తులపై విచారణ చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు

**సీఎం కెసిఆర్ రాజ శ్యామల యాగం**

సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ లో తలపెట్టిన రాజశ్యామల యాగం పై ఆయన నోరుమెదుపారు.ద్వాపర యుగం, త్రేతా యుగం లో సనాతన ధర్మం ఆచరిస్తూ చేసే యాగాలు బాగుంటాయి వాటిని మనం గౌరవించాలి కానీ ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎర్రవల్లి లోని తన ఫామ్ హౌస్ లో రాజశ్యామల యాగం ఎవరి శ్రేయస్సు కోసము తలపెట్టారో జవాబు చెప్పాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

**కావాలనే కాంగ్రెస్ నేతల పై ఐటీ సోదాలు**

దోచి దాచిన వాళ్లను మరిచి గత పది ఏళ్ల నుంచి అధికారం కు దూరంగా ఉన్న కాంగ్రెస్ నేతలపై కసితో ఐటీ సోదాలు

..మిగతా |2| లో



## కాంగ్రెస్ పార్టీని వీడిన కంటోన్మెంట్ నేత కనుకుల జనార్ధన్ రెడ్డి

- మంత్రి కేటీఆర్ సమక్షంలో గులాబీ పార్టీ తీర్థం
- 60ఏళ్ళు కాంగ్రెస్ కు సేవా చేసినా, నాకు అన్యాయం చేశారు

**సికింద్రాబాద్ కంటోన్మెంట్,విశాలభారతి:** ఆరు వసంతాలు కంటోన్మెంట్ లో కాంగ్రెస్ పార్టీ కోసం పనించేసినా గుర్తింపు లేకపోవడం బాధాకరం అని మాజీ ఎంఎల్ సీ కనుకుల జనార్ధన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి తీరుతో మనస్తాపానికి గురైన అయన పార్టీకి రాజీనామా చేశారు. మంత్రి మల్లారెడ్డి తో కలిసి కే టీ ఆర్ సమక్షంలో గులాబీ పార్టీ లో చేరారు..కాంగ్రెస్ పార్టీ జాతీయ సేవాదళ్ కోశాధికారి పనిచేస్తున్నారు. కాగా తనకు ఎటువంటి

..మిగతా |2| లో



## కంటోన్మెంట్ పై మంత్రి తలసాని కన్ను

- ఎన్నికల ప్రచారం పై సమీక్ష
- అందరు కలిసి పనిచేయాలనీ దిశా నిర్దేశం
- సాయన్న బిడ్డకు సబ్బండవర్ణాల సంపూర్ణ మద్దతు
- కంటోన్మెంట్ ఇంటింటా గులాబీ చర్చ

**కంటోన్మెంట్, విశాలభారతి:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో విభేదాలు,అంతర్గత కలహాలకు తావు లేకుండా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల ప్రచారంపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి నేతలను సమన్వయపరిచారు.నేతల్లో ఉన్న అసంతృప్తిని పక్కన పెట్టాలని, ఎన్నికలలో గెలుపు దిశగా పనిచేసే అభ్యర్థి లాస్య నందితను గెలిపించాలని హెచ్చరించారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో గులాబీ పార్టీ కి సబ్బండవర్ణాలన్నీ

..మిగతా |3| లో

vishalabharathi
Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక

www.vishalabharati.com
epaper:vishalabharati.com
శుక్రవారం,
03 నవంబర్ 2023
హైదరాబాద్

# ఎల్బీనగర్‌లో సామ రంగారెడ్డి గెలుపు ఖాయం

- **బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు వాసు చౌదరి**
- **టికెట్ కేటాయించడంపై బీజేపీ నాయకుల హర్షం**



**ఎల్బీనగర్, విశాల భారతి:** ఎల్బీనగర్ ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి గెలుపు ఖాయమని బీజేపీ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు వాసు చౌదరి అన్నారు. గురువారం బీజేపీ హైకమాండ్ ఎల్బీనగర్ నియోజకవర్గ అభ్యర్థిగా సామ రంగారెడ్డి ని ప్రకటించడంపై ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. రంగన్నకు టికెట్‌రావడంపై బీజేపీ కార్యకర్తలతో పాటు ఎల్బీనగర్‌ప్రజలు ఎంతో సంతోషంతో ఉన్నారన్నారు. గత 20 ఏండ్లుగా ఎలాంటి పదవి లేకున్నా.. రంగన్న ఎల్బీనగర్‌ప్రజల పక్షాన అలుపెరగని పోరాటం చేస్తున్నారన్నారు. అనునిత్యం ప్రజల మధ్యే ఉంటూ .. ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికీ కుటుంబ సభ్యుడిలా మెదులుతున్నారన్నారు. 'ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్' నుంచి ఎంతోమంది మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఇప్పించి, వారికి ఉపాధి అవకాశాలు కల్పించిన గొప్ప మానవతా వాది అన్నారు. నియోజకవర్గంలో ఎలాంటి విపత్కర పరిస్థితులు వచ్చినా.. ముఖ్యంగా ఆయా స్లమ్‌ఏరియాస్‌లో ప్రజలకు తాగునీటి కష్టాలొస్తే..సొంతంగా నీటి సరఫరా చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయన్నారు. నియోజకవర్గంలోని నిరుద్యోగుల సమస్యల ఆయన ఎనలేని పోరాటాలు చేశారన్నారు. ప్రస్తుత బీఆర్ఎస్ అభ్యర్థి , ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తరచూ నియోజకవర్గంలో ట్యాక్స్ తగ్గించేందుకు కృషి చేస్తున్నానని చెప్పుకుంటున్నారని, ఆ ట్యాక్స్‌తగ్గించాలని ముందుగా ప్రజలను ఏకం చేసి ప్రభుత్వం పై పోరాటం చేసింది రంగన్ననే అన్నారు. ఇలా ఎన్నో ప్రజా ఉద్యమాలను నిర్మించిన ఘనత ఆయనకే దక్కిందన్నారు. ఇలా ఎల్బీనగర్‌నియోజకవర్గంలోని ప్రజల ప్రతి సమస్యపై సంపూర్ణ అవగాహన ఉన్న రంగన్నను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని, నియోజకవర్గం రాష్ట్రానికే రోల్‌మోడల్ గా తీర్చిదిద్దుతారన్నారు. నియోజకవర్గంలో అన్నివర్గాలకు అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందాలంటే సుధీర్‌రెడ్డి అవినీతి పాలనకు చరమగీతం పాడాలని వాసు చౌదరి పిలుపు నిచ్చారు. ప్రజా సమస్యలపై ఎంతో అవగాహన ఉన్న రంగన్నకు ఒక్కసారి ఎల్బీనగర్ అవకాశం ఇవ్వాలని ఎల్బీనగర్ ప్రజలను కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను పారదర్శకంగా నియోజకవర్గంలో అమలు చేస్తారన్నారు. గెలిపిస్తే అన్నివర్గాల పేదలకు న్యాయం చేస్తారని హామీ ఇచ్చారు.



# కాంగ్రెస్ పార్టీని వీడిన కంటోన్మెంట్ నేత కనుకుల జనార్దన్ రెడ్డి

- **మంత్రి కేటీఆర్ సమక్షంలో గులాబీ పార్టీ తీర్థం**
- **60ఏళ్ళు కాంగ్రెస్‌కు సేవా చేసినా, నాకు అన్యాయం చేశారు**



**సికింద్రాబాద్ కంటోన్మెంట్,విశాలభారతి:** ఆరు వసంతాలు కంటోన్మెంట్ లో కాంగ్రెస్ పార్టీ కోసం పనించేసినా గుర్తింపు లేకపోవడం బాధాకరం అని మాజీ ఎంఎల్ సీ కనుకుల జనార్దన్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి తీరుతో మనస్తాపానికి గురైన అయన పార్టీకి రాజీనామా చేశారు. మంత్రి మల్లారెడ్డి తో కలిసి కే టీ ఆర్ సమక్షంలో గులాబీ పార్టీ లో చేరారు.. కాంగ్రెస్ పార్టీ జాతీయ సేవాదళ్ కోశాధికారి పని చేస్తున్నారు. కాగా తనకు ఎటువంటి ప్రార్దనత లేకపోవడం, కంటోన్మెంట్ కు సంబందించి ఎన్నికల సమాచారం ఇవ్వకపోవడం తో రాజీనామా చేయక తప్పలేదని వివరించారు.

కంటోన్మెంట్ నియోజకవర్గానికి చెందిన కనుకుల జనార్దన్ రెడ్డి గడిచిన 60 ఏళ్లు సుధీర్ఘ కాలంగా కాంగ్రెస్ పార్టీలోనే ఉంది పార్టీ కోసం పనిచేశారు.అంతేకాదు కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డికి స్వయాన బావ..ఇది ఇలా ఉంటే కంటోన్మెంట్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గాపని చేశారు. గతం లో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్ర సేవాదళ్ విభాగం అధ్యక్షుడిగా కూడా పనిచేశారు.

ఈ కార్యక్రమం లో కనుకుల పద్మారెడ్డి, కనుకుల అక్షిత్ రెడ్డి, మాడ సిద్దిరాంరెడ్డి,సింగిరెడ్డి యుగేంధర్ రెడ్డి,నర్సింహారెడ్డి, సత్యనారాయణ రెడ్డి,సదానంద్ రెడ్డి, నరేందర్ రెడ్డి,నవాబ్ రెడ్డి,సురేష్, దినేష్, మీర్జా లతీఫ్,మోహన్ రావు ఇతరులు పాల్గొన్నారు.

# కక్ష సాధింపులో భాగమే ఐటీ సోదాలు






- **బండి రమేష్ ఆరోపణలు**
- **కాంగ్రెస్ అధికారం లోకిరాగానే బీఆర్ఎస్ నేతల ఆస్తులు పై విచారణ**
- **యాగం ఎవరి కోసం? సీఎం కెసిఆర్ పై ఫైర్**



**కూకట్ పల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రములో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని కూకట్పల్లి కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ స్పష్టం చేశారు. రెండు పర్యాయాలు రాష్ట్రాన్ని పాలించిన టిఆర్ఎస్ పై ప్రజలు అసంతృప్తిలో ఉన్నారని ఆయన వివరించారు.టిఆర్ఎస్ అధికారంలో సీఎం కేసీఆర్ మంత్రులు ఎమ్మెల్యేలు వేల కోట్లు దోచుకుని, ఆర్థికంగా స్థిరపడ్డారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ గవర్నమెంట్ అధికారంలోకి వచ్చిన వెంటనే సీఎంతో పాటు మంత్రులు,ఎమ్మెల్యేల ఆస్తులపై విచారణ చేపడతామని ఈ సందర్భంగా తెలిపారు

**సీఎం కెసిఆర్ రాజ శ్యామల యాగం**

సీఎం కేసీఆర్ ఫామ్ హౌస్ లో తలపెట్టిన రాజ శ్యామల యాగం పై ఆయన నోరుమెదుపారు. ద్వాపర యుగం, త్రేతా యుగం లో సనాతన ధర్మం ఆచరిస్తూ చేసే యాగాలు బాగుంటాయి వాటిని మనం గౌరవించాలి కానీ ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎర్రవల్లి లోని తన ఫామ్ హౌస్ లో రాజశ్యామల యాగం ఎవరి శ్రేయస్సు కోసము తలపెట్టారో జవాబు చెప్పాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

**కావాలనే కాంగ్రెస్ నేతల పై ఐటీ సోదాలు**

దోచి దాచిన వాళ్లను మరిచి గత పది ఏళ్ల నుంచి అధికారం కు దూరంగా ఉన్న కాంగ్రెస్ నేతలపై కసితో ఐటీ సోదాలు నిర్వహించడం సీఎం కేసీఆర్ విజ్ఞతకే వదిలేస్తున్నామని, భవిష్యత్తులో మా ప్రభుత్వం రానుందని, అప్పుడు దోచిన ప్రతి నాయకుడి నుంచి ప్రతి పైసా వసూల్ చేస్తామని హెచ్చరించారు. ప్రాజెక్టుల పేరుతో వేల కోట్ల రూపాయలు దోచుకుని ఖజానా నింపుకున్నారని స్పష్టం చేశారు. కక్ష సాధింపులో భాగంగానే కాంగ్రెస్ నేతల ఇండ్లపై కావాలని ఐటీ సోదాలు నిర్వహించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని వివరించారు.

ఇదిలా ఉంటే తెలంగాణ రాష్ట్రాన్ని గెలిచి అధికారం చేపట్టి,రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి బహుమతిగా ఇవ్వాలని ప్రజలను కోరారు. ఇప్పటికే ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టేందుకు 1000 కళ్ళతో ఎదురుచూస్తున్నారు గుర్తు చేశారు. ఎన్నికల్లో కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ గెలిచి తీరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఎన్నికల ప్రచారంలో భాగంగా బోయినపల్లి డివిజన్లోని అంజయ్య నగర్,కట్ట మైసమ్మ నగర్ పలు బస్తీలు తిరుగుతూ మీ అమూల్యమైన ఓటు కాంగ్రెస్ పార్టీకి వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నేషనల్ సెక్రటరీ చెరిత కొంకన్,కూకట్పల్లి నియోజకవర్గం టీపిసిసి సెక్రటరీ దండుగుల యాదగిరి ,డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి,ఆనంద్, కిరణ్ గౌడ్,శశిధర్,శంషుద్దీన్,శ్రీరాములు,శ్రీను, విజయ్ కాంత్,ఇతరులు పాల్గొన్నారు

# కారు మనదే సర్కారు మనదే

- **ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం**
- **కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు**





**శేరిలింగంపల్లి విశాల భారతి:** తెలంగాణ రాష్ట్రంలో ముచ్చటగా మూడో సారి హ్యాట్రిక్ విజయం ఖాయమని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు అన్నారు. గురువారం డివిజన్ పరిధిలోని హైదర్ నగర్ గ్రామంలో చేపట్టిన ఎన్నికల ప్రచారాన్ని స్థానిక నాయకులు,కార్యకర్తలు,పార్టీ అభిమానులతో కలిసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అంతకు ముందు హైదర్ నగర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు .ఈ మేరకు కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు వివరిస్తూ ఆయన ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాలను వివరిస్తూ ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయని తెలిపారు.అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు జరగాలంటే మళ్ళీ ఎమ్మెల్యేగా అరెకాపుడి గాంధీని మళ్ళీ ఒకసారి అవకాశం కల్పించాలని కోరారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్,నాయకులు నక్క శ్రీనివాస్,సాద బాలయ్య,సాద దానయ్య,ఎంఎ ఖదీర్,సాద రమేష్,మాధవి,లత,స్వప్న రెడ్డి,విమల,జుబెద,అశ్రఫ్ బిన్ హాది,సత్తార్,దారుపల్లి అనిల్, యాసిన్,పర్వీన్,బిజాన్ బీ, సద్దాం,ముజిబ్ కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి సోమవంశ (సారా) క్షత్రియుల మద్దతు

**పటాన్ చెరువిశాల భారతి:** రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ పటాన్ చెరు అభ్యర్థి, స్థానిక శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విజయానికి సంపూర్ణ సహకారం అందిస్తామని సోమవంశ క్షత్రియులు ప్రకటించారు. గురువారం పటాన్ చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన సోమవంశ క్షత్రియుల ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కులం మతం ప్రాంతం తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజల సంక్షేమం లక్ష్యంగా సీఎం కేసీఆర్ పనిచేస్తున్నారని తెలిపారు. ఇందుకు అనుగుణంగా పటాన్ చెరు నియోజకవర్గంలోనూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక విజ్ఞప్తి తోడ్పాటు అందిస్తున్నామని తెలిపారు. కొనసాగుతున్న అభివృద్ధి సంక్షేమం మరింత ముందుకు వెళ్లాలంటే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి బిఆ



ర్ఎస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శంకర్ యాదవ్, సీనియర్ నాయకులు నగేష్, గడ్డపోతారం ఎంపీటీసీ జానా బాయి, మంగంపేట సర్పంచ్ ప్రశాంతి నరేందర్, సంఘం అధ్యక్షులు బాలేరావు శ్రీనివాస్, వైస్ ప్రెసిడెంట్ జైత్వల కృష్ణ, రూపేరావు సురేందర్, సారా శేఖర్, ఉన్యాల బాలకృష్ణ, రూపేరావు నరేందర్, శెట్టి వరంగల్ రవి, రూపేరావు మహేందర్, జైత్వల నవీన్, సతీష్, బోరదా నర్సింగ రావు, ప్రభాకర్, ఉన్యాల నాగరాజు, శ్రీనివాస్, జైత్వల విజయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.





# కంటోన్మెంట్ పై మంత్రి తలసాని కన్ను

- ఎన్నికల ప్రచారం పై సమీక్ష
- అందరు కలిసి పనిచేయాలనీ దిశా నిర్దేశం
- సాయన్న బిడ్డకు సబ్బండవర్ణాల సంపూర్ణ మద్దతు
- కంటోన్మెంట్ ఇంటింటా గులాబీ చర్చ

**కంటోన్మెంట్, విశాలభారతి:** కంటోన్మెంట్ నియోజకవర్గంలో విభేదాలు, అంతర్గత కలహాలకు తావు లేకుండా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఎన్నికల ప్రచారంపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి నేతలను సమన్వయపరిచారు. నేతల్లో ఉన్న అసంతృప్తిని పక్కన పెట్టాలని, ఎన్నికలలో గెలుపు దిశగా పనిచేసే అభ్యర్థి లాస్య నందితను గెలిపించాలని హెచ్చరించారు.

**సికింద్రాబాద్ కంటోన్మెంట్**

నియోజకవర్గంలో గులాబీ పార్టీ కి సబ్బండవర్ణాలన్నీ మద్దతు తెలిపారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లాస్యనందితకు స్వచ్చంగా సంపూర్ణ మద్దతు ప్రకటించి స్వాగతం ఫలికారు. పాదయాత్ర తో ప్రజల్లోకి వెళ్లిన అభ్యర్థి కి జనం అండగా నిలిచి విజయం మీదే అంటూ ఆశీర్వదించారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న బిడ్డ తోడుగా నిలిచి గెలిపిస్తామని హామీ ఇచ్చారు .ఎన్నికల ప్రచారంలో భాగంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో నాల్గో వార్డ్ లో పాదయాత్ర చేపట్టారు. కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎలక్షన్ ఇంఛార్జ్, బెవరేజెస్ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నగేశ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యురాలు నళిని కిరణ్, పార్టీ నాయకురాలు నివేదిత ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లనాకు సీఎం కెసిఆర్ చేపట్టిన పథకాలు వివరించారు. క్యాంపెయిన్ లో పాల్గొన్నారు. లక్ష్మీ నగర్, ఎంఈఎస్ కాలనీ, రైల్వే కాలనీ, ఆకుల నారాయణ కాలనీల్లో ఇంటింటికీ తిరుగుతూ గులాబీ పార్టీ కారు గుర్తు కు ఓట్ వేసి లాస్య ను గెలిపించాలని సూచించారు. మరోవైపు కెసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలకు లబ్ధిదారులంతా స్వచ్చందంగా ముందుకొచ్చి గులాబీకి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని బోర్డు మాజీ సభ్యురాలు నళిని కిరణ్ చెప్పారు. అన్నివర్గాల సంక్షేమం కోసం పాటుపడుతున్న గులాబీపార్టీ వెన్నంటి ఉంటామని ప్రతినబూనారు. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు వినోద్, శ్రీకాంత్, గంగారామ్, అశోక్ కుమార్, రామ్మోహన్, విజయలక్ష్మి, పనస సంతోష్, హ్యాపీ టీమ్ సభ్యులు, పలువురు నేతలు, ఉద్యమకారులు, పార్టీ అనుబంధ సంఘాల సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను గెలిపించుకుందాం

## పోమాల్ పల్లిలో ఆరు డిక్లరేషన్లపై ఇంటింటి ప్రచారం

**షాద్ నగర్‌విశాలభారతి:** తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను గెలిపించుకోవడం ద్వారా మన జీవితాలను బాగుపర్చుకుందామని పోమాల్ పల్లి ఉప సర్పంచ్ అనుమగళ్ల రమేష్ అన్నారు. గురువారం నియోజకవర్గంలోని కేశంపేట మండలం పోమాల్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఇటీవల విడుదల చేసిన ఆరు గ్యారెంటీల గురించి ప్రజలకు ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసి తీరుతుందన్నారు. విచిత్రమేమంటే బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలుకు సాధ్యం కాదంటారు. వారిచ్చే హామీలు మాత్రం అమలుకు సాధ్యమని గొప్పలు చెబుతున్నారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500, టీఎస్ఆర్టీసీ



బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, పేద మహిళలకు రూ.500కే గ్యాస్ సిలిండర్ అమలుచేస్తామని తెలిపారు. రైతు భరోసా కింద ఎకరాకు రైతుకు ఏడాదికి రూ.15 వేలు, కౌలు రైతుకూ ఎకరాకు ఏడాదికి రూ.15 వేలు, రైతు కూలీలకు ఏడాదికి రూ.12 వేలు, సామాన్యులకు 200 యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వనున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో గ్రామ వార్డ్ సభ్యులు ఇటమోని మహేష్, పెబ్బే చంద్రయ్య, భరత్, కాంత్, కృష్ణ, తిరుమలయ్య, చెన్న కేశవులు, శ్రీను, శ్రీనివాస్, మల్లయ్య, మల్లేష్, యాదయ్య, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# ప్రొ.తుమ్మ కృష్ణ రావు గొప్ప అడ్మినిస్ట్రేటర్, విద్యార్థుల ఉద్యోగుల నేస్తం

## ఓయూ భూముల సంరక్షణ కోసం కృషి చేశాడు.

**మాజీ వీసీ ప్రొ.రామచంద్రం**

**సికింద్రాబాద్, విశాలభారతి:** ప్రొ.తుమ్మ కృష్ణ రావు గొప్ప అడ్మినిస్ట్రేటర్ విద్యార్థుల ఉద్యోగుల నేస్తం అని ఓయూ మాజీ వీసీ ప్రొ.శిరందాస్. రామచంద్రం అన్నారు. మహాత్మ గాంధీ యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రార్, ఓయూ మాజీ ఓఎస్డీ ప్రొ. తుమ్మ కృష్ణ రావు పదవీ విరమణ సభను ఫిలాసఫీ విభాగం విద్యార్థుల ఆధ్వర్యంలో ఆర్ట్స్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిధులు గా పాల్గొన్న మహాత్మా గాంధీ వీసీ ప్రొ.చొల్లేటి.గోపాల్ రెడ్డి, పాలమూరు యూనివర్సిటీ వీసీ ప్రొ.లక్ష్మి కాంత్ రాథోడ్ లు మాట్లాడుతూ. ఓయూలోనే పుట్టి పెరిగిన, ఎన్ ఎస్ యు ఐ నేత, మరియు ప్రొపెసర్ గా వివిధ అకడమిక్ పదవులకు వన్నె తెచ్చిన, ప్రధానంగా యూనివర్సిటీ భూముల సంరక్షణ విషయం లో ప్రత్యేక కృషి చేసిన వ్యక్తులలో ఒకరు అన్నారు. అయిన పట్ల యూనివర్సిటీ అధికారులు ఇటీవలే అనుసరించిన వైఖరి పాలకులు వ్యక్తిగత కక్షపూరిత విధానం బాధాకరం అన్నారు. అనంతరం ప్రొ.కృష్ణ రావు మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ఓయూతో నా అనుబంధం అని గుర్తుకుతెచ్చుకుని, ఏ పదవిలో ఉన్న నిబంధనల ప్రకారం మానవతా దృక్పథంతో పనిచేసినట్లు ఓయు తనకు ఎంతో ఇచ్చిందని కన్నీళ్లు పెట్టుకున్నారు. అందుకే సభకు ఇంత మంది రావడం తన అదృష్టమని అన్నారు. నా భార్య, సహా అధ్యాపకులు, విద్యార్థులు, తోనే ఈ స్థాయికి వచ్చానని అయిన ప్రొ. రామ చంద్రం, ప్రొ.గోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు చెప్పారు. ప్రతి పదవికి వన్నె తెచ్చానని చెప్పారు. కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ వీసీ ప్రొ.సంకశాల.మల్లేశం, హెడ్ డా.సి యచ్. వంశీధర్, ప్రొ.బీడీ లావోటీ, భారత్ విద్యా సంస్థల చైర్మన్ వేణు గోపాల్ రెడ్డి, ఔట అధ్యక్షుడు ప్రొ.మనోహర్, కంట్రోలర్ ప్రొ.రాములు, ఆడిట్ సెల్ డైరెక్టర్ ప్రొ.శ్రీనగేష్, అధ్యాపకులు సురేందర్ రెడ్డి, ప్రొ.నాగేశ్వర్ రావు, అప్పారావు, చెన్నప్ప, కిషన్, సూర్యదనుంజయ్, శైలజ, కొండ నాగేశ్వర్ రావు, బాలు నాయక్, ఉమేష్, కోరెముల శ్రీనివాస్, మురళీధర్ రెడ్డి, గంగాధర్, ఉద్యోగ సంఘాలు నేతలు జ్ఞానేశ్వర్, నాగరాజా రావు, విజయ్ కుమార్, అశోక్ పాల్గొని కృష్ణ రావు, అయిన సతీమణి జయశ్రీ ని ఘనంగా సన్మానించారు.



# షాద్ నగర్ బీజేపీ అభ్యర్థిగా అందె బాబయ్య

**షాద్ నగర్, విశాలభారతి:** షాద్ నగర్ బీజేపీ అభ్యర్థిగా అందె బాబయ్యను అధిష్టానం ఎంపిక చేసింది. గురువారం విడుదల చేసిన బీజేపీ మూడవ విడత జాబితాలో షాద్ నగర్ బీజేపీ అభ్యర్థిగా సీనియర్ రాజకీయ నాయకుడు, ముదిరాజ్ బిడ్డ అందె బాబయ్యను టికెట్ వరించడం పట్ల ఆయన అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గతంలో తెలుగుదేశం పార్టీ నాయకుడిగా 30 ఏళ్లపాటు సేవలు అందించిన బాబయ్య ఆ తర్వాత టిఆర్ఎస్ పార్టీలో చేరారు. రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న బాబయ్య ఆ పార్టీకి రాజీనామా చేసి ఈటెల రాజేందర్ అనుచరుడిగా భారతీయ జనతా పార్టీలో చేరారు. మొదటి నుండి ఈటల రాజేందర్ పైనే ఆశలు పెట్టుకున్న బాబయ్యకు ఈటల న్యాయం చేశారు. మొట్టమొదటిసారిగా బాబయ్య అసెంబ్లీ బరిలో దిగనున్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com





# ఎట్టికైనా మట్టికైనా మనోడే కావాలి

- **మనకున్న ప్రేమ తెలంగాణపై ఢిల్లీ నాయకులకుంటదా.**
- **కేసీఆర్ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం.**
- **ఎన్నికల ప్రచారంలో అంజయ్యయాదవ్.**

**షాద్ నగర్,విశాలభారతి:** తెలంగాణ ప్రజల పట్ల మన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఉన్న ఆర్తి, ఆలోచన, ప్రేమ ఢిల్లీ నాయకులైన రాహుల్ కో, ప్రధాని మోదీ కో ఉండదని ఎట్టికైనా మట్టికైనా మనోడే కావాలని,కేసీఆర్ తోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని బిఆర్ఎస్ నియోజకవర్గ అభ్యర్థి అంజయ్యయాదవ్ అన్నారు. గురువారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల పరిధిలోని పడమటి గడ్డ తండా,అవాజ్ మియా పడకల్, పాపిరెడ్డి గూడ, గుట్టల గడ్డ తండా, తూర్పు గడ్డ తండా, దత్తాయపల్లి, ఇప్పలపల్లి, దేవుని గుడి తండా,రాగ్యతండా, పోమాలపల్లి, కొండారెడ్డి పల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. గ్రామానికి విచ్చేసిన అంజయ్య యాదవ్ కు మహిళలు, యువత, బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమాలలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో సాగు, తాగునీరు, రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి ఇలా ప్రజలకు అవసరమైన అన్ని సంక్షేమ పథకాలను ఇస్తున్నామన్నారు. అన్నిరంగాల్లో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా నిలిచిందని, ఎన్నికల వేళ ప్రతిపక్షాలు చెప్పే కలబొల్లి మాటలు నమ్మి మోసపోవద్దని, మళ్ళీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన అన్నారు. 'తెలంగాణ రాక ముందు మన బతుకులు ఎట్లుండే. రాష్ట్రం వచ్చినంకా మన బతుకులు ఎట్ల బాగుపడ్డాయో మన కళ్ల ముందు కనపడుతుంది. కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తెలంగాణ పథకాలేవి? అక్కడ వాళ్ళు తెలంగాణ పథకాలు అమలు చేయాలని ఆయా రాష్ట్రాలలో ఆందోళనలు చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో షాద్నగర్ నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని నన్ను ఆశీర్వదించి రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని అంజయ్య యాదవ్ కోరారు. ఆయా కార్యక్రమాలలో బిఆర్ఎస్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మురళీధర్ రెడ్డి, జగదీశ్వర్ గౌడ్, లక్ష్మీనారాయణ గౌడ్,నారాయణరెడ్డి,రాంబల్ నాయక్, తలసాని వెంకట్ రెడ్డి,తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,తోట ఆంజనేయులు, శంకర్ నాయక్,కుమార్ గౌడ్,జమాల్ ఖాన్,నవీన్ కుమార్, కృష్ణయ్య,మల్లేష్ యాదవ్,యారం శేఖర్ రెడ్డి,పల్లాటి కృష్ణయ్య, వేణుగోపాలాచారి ,తిరుమల్ రెడ్డి శ్రీనివాస్, జగన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బోడుప్పల్ లో పోలీస్ కవాత్



**మేడిపల్లి విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు బోడుప్పల్ లో సీఐ. సైదులు ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో పోలీస్ కవాతు కార్యక్రమం నిర్వహించారు. దేవేందర్ నగర్. ఇంద్రా నగర్. వీరారెడ్డి నగర్ లో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి. డి. జానకి మేడిపల్లి సీఐ.సైదులు,ఎస్సై. కృష్ణతో పాటు దాదాపు 100 మంది కేంద్రబలగాలు పాల్గొన్నారు.




# తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను గెలిపించుకుందాం

**కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి.**

**షాద్ నగర్,విశాలభారతి:** తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ను గెలిపించుకుందామని కేశంపేట జడ్పీటీసీ తాండ్ర విశాలశ్రవణ్ రెడ్డి అన్నారు. గురువారం కేశంపేట మండలపరిధిలోని బోధనంపల్లి, దత్తాయిపల్లి గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలను ఆమె ప్రారంభించారు. రెండు సార్లు బిఆర్ఎస్ పార్టీకి అవకాశం యిచ్చారని,ఈ సారి కాంగ్రెస్ కు అవకాశం ఇచ్చి చూడాలన్నారు. అలాగే నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి శంకరన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు గూడ వీరేశం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాస్కర్ గౌడ్,నాయకులు కర్ణాకర్ రెడ్డి,వెంకటేష్,తర్ర బాలకృష్ణయ్య,శ్రీధర్ రెడ్డి,గిరి యాదవ్,నీల పాండు,నర్సింలు,యాదయ్య,రాజశేఖర్,వెంకట్ రెడ్డి,రమేష్,మల్లయ్యలు పాల్గొన్నారు.




# కారు గుర్తుకే ఓటేద్దాం

- **బీఆర్ఎస్ పార్టీకి హట్రిక్ విజయాలను అందజేద్దాం**
- **చైర్మన్ మర్రి దీపికా నర్సింహారెడ్డి**
- **మల్లారెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకొని నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడుదాం**
- **మేడ్చల్ మున్సిపాలిటీలో కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ ప్రచారం**

**మేడ్చల్ విశాల భారతి:** మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డిని వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు తరపునుండి మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చామకూర మహేందర్ రెడ్డి సతీమణి బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకురాలు చామకూర శాలిని మహేందర్ రెడ్డి, మేడ్చల్ మున్సిపల్ చైర్ పర్సన్ మర్రి దీపికా నర్సింహ్మారెడ్డిలతో కలిసి కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ పాదయాత్ర చేస్తూ ఇంటింటికి వెళ్లి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగిందిని తెలిపారు. వార్డు పరిధిలోని గొల్ల బస్తీ, వంజరి బస్తీ, కురుమ బస్తీ, ముస్లిం బస్తీ, స్టేషన్ రోడ్డు, రైతు బజార్, మటన్ మార్కెట్ పలు గల్లీలల్లో ఇంటింటికి వెళ్లి కాలనీ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని ప్రచారం చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ మాట్లాడుతూ రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించామన్నారు. పాదయాత్ర చేస్తూ ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు ఆప్యాయంగా స్వాగతం పలుకుతున్నారని సంతోషం వ్యక్తం చేసిన కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ. సీఎం కేసీఆర్ అమలు చేసిన ఎన్నో సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి పనులను ప్రజలు మరిచిపోలేదని, ఎవరింటికి వెళ్లిన ఆసరా పెన్షన్, కల్యాణ లక్ష్మీ వంటి వాటి గురించే మాట్లాడుతున్నారని అన్నారు. తనతో పాటు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న నాయకులకు, మహిళలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ. మనందరం బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం సమిష్టిగా పనిచేసి చామకూర మల్లారెడ్డి విజయాన్ని అందించాలని కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ కోరారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి పెంజర్ల భాస్కర్ యాదవ్, మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ కౌడే నాగేందర్ కురుమ, మేడ్చల్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఒగ్గు శంకర్ కురుమ, 23వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కౌడే శ్రీశైలం కురుమ, 23వ వార్డు బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఉద్దెమర్రి రాజు ముదిరాజ్, లవంగు శైలెందర్ వంజరి, నాగరాజు వంజరి, పెంజర్ల సాయి యాదవ్, కుశ్వంత్ సింగ్, ధృవ ముదిరాజ్, శేఖర్ రెడ్డి, అజయ్, సన్నీ, రాము, అఖిల్, బబ్లూ, అన్ను బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు,యువకులు తదితరులు పాల్గొన్నారు.



# మల్లారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

**రెండవ వార్డ్ లో ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ నాయకులు**

**మేడ్చల్ ,విశాలభారతి:**మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని రెండవ వార్డ్ లో మండల శిల్ప రవి కుమార్ ఆధ్వర్యంలో చైర్పర్సన్ మర్రి దీపికా నరసింహారెడ్డి మరియు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ మహేందర్ రెడ్డి సతీమణి శాలినితో కలిసి బిఆర్ఎస్ పార్టీని గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కారు గుర్తుకే ఓటేద్దాం బిఆర్ఎస్ పార్టీనే గెలిపిద్దామని తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ గా మారాలంటే కెసిఆర్ వల్లే సాధ్యమవుతుందని కెసిఆర్ ప్రకటన సంక్షేమ పథకాల వల్ల ప్రతి ఇంటికి ఏదో రూపన సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. మంత్రి మల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి నియోజకవర్గం మొత్తం తిరిగి ప్రజలకు సమస్య ఎలాంటి సమస్యలు అసౌకర్యాలు ఉన్నాయో తెలుసుకొని ప్రజల మౌలిక వసతుల కోసం తన సొంత నిధులతో ప్రతి గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజీలు దేవాలయాలకు నిధులు కుల సంఘ భవనాల నిర్మాణాలకు ఆర్థిక సహాయం అందజేసి డబ్బు అధికారం కోసం పనిచేసే రాజకీయ నాయకుడిని కాదని నిరూపించుకున్నారని అన్నారు. మల్లారెడ్డి రెండవసారి భారీ మెజార్టీతో గెలిపించుకొని నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఈశ్వరయ్య, కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ రఫీక్, గోగికర్ హరి, నారెడ్డి జీవన్ రెడ్డి, అబేద్ ఖాన్, నా రెడ్డి అంజిరెడ్డి, లక్ష్మీ, సురేఖ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com


# బిఆర్ఎస్ గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదు

- **మేడ్చల్ మండల అధ్యక్షుడు చీర్ల దయానంద్ యాదవ్**
- **నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసింది బిఆర్ఎస్ పార్టీయే**
- **కాంగ్రెస్, బీజేపీ పార్టీ మాటలు నమ్మొద్దు,**
- **రాష్టంలో మరోసారి బిఆర్ఎస్ దే అధికారం**



**మేడ్చల్,విశాలభారతి:** రాష్టంలో బిఆర్ ఎస్ గెలుపును ఏ శక్తి అడ్డుకోలేదని, ఎన్నికలు రాగానే ఆగం కాకుండా..రాయేదో రత్నమేదో గుర్తించాలని. ప్రజలు ఆలోచించి అభివృద్ధి వైపు ఓటు వేయాలని బీఆర్ఎస్ పార్టీ మేడ్చల్ మండల అధ్యక్షుడు చీర్ల దయానంద్ యాదవ్ ప్రజలకు సూచించారు. ఎన్నికలు రావడంతో బీజేపీ, కాంగ్రెస్ ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకోవాలని చూస్తున్నారని అలాంటివారిని నమ్మి మోసపోవద్దన్నారు. మేడ్చల్ నియోజకవర్గని తన సొంత డబ్బులతో అభివృద్ధి చేస్తున్న ఏకైక నాయకుడు మల్లారెడ్డి అని ఎవరికి ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి సమస్య పరిష్కరిస్తారని అన్నారు. ఇప్పటివరకు మేడ్చల్ నియోజకవర్గంలోని గ్రామంలో పర్యటించిన నాయకుడు లేడని కానీ మన మంత్రి మల్లారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి ఇంటిని సందర్శించిన వ్యక్తిని కొనియాడారు. అలాంటి వ్యక్తిని రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి మన వంతు కృషి చేద్దామని అన్నారు.




# కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రావాలి

**హైదరాబాద్ జిల్లా టీపీసీసీ క్యాంపియన్ కమిటీ కో ఆర్డినేటర్ గా శ్రీరాం శివకుమార్**

**సికింద్రాబాద్, విశాలభారతి:** రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబించిన బీఆర్ఎస్ పార్టీని గద్దె దింపి కాంగ్రెస్ జెండా ఎగురస్తామని హైదరాబాద్ జిల్లా టీపీసీసీ ప్రచార కమిటి కోఆర్డినేటర్ శ్రీరాం శివకుమార్ పేర్కొన్నారు. ఇటీవల శ్రీరాం శివకుమార్ జిల్లా టీపీసీసీ హైదరాబాద్ ప్రచార కమిటి కో ఆర్డినేటర్ గా నియమితులైన సందర్భంగా గురువారం తార్నాకలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీరాం శివకుమార్ మాట్లాడుతూ. తాను పొలిటికల్ జేఏసీ జిల్లా చైర్మన్ గా 2001 నుంచి తెలంగాణ ఉద్యమంతో పాటు వలు సామాజిక సేవా కార్యక్రమాలను చేపట్టానని గుర్తు చేశారు. తాను చేసిన సేవలను గుర్తించి టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, మాజీ ఎంపీ మధుయాస్కీ గౌడ్ తనకు టీపీసీసీ కమీటి కోఆర్డినేటర్ గా, నియమించారని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలను విస్మరించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఈ ఎన్నికల్లో ప్రజలు ఒడగొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని, రాబోయేది కాంగ్రెస్ పార్టీయే అన్నారు. తాను పార్టీకి సేవకుడిగా ఉంటూ బలోపేతానికి కృషి చేస్తానని చెప్పారు. నగరంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానని, నగరవాసులు కాంగ్రెస్ పార్టీని దీవించాలన్నారు. ఈ సందర్భంగా శివ కుమార్ ను ఘనంగా కాంగ్రెస్ పార్టీ స్థానిక నేతలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాయకులు రాంలాల్, కిషోర్ యాదవ్, వంగ ఉపేందర్, బెల్లం కొండ మణయ్య, సుధాకర్, వెంకట్, టి.కిషన్, రాంరాజ్ ,డా.సత్యం,విష్ణు వర్ధన్, మోహన్, సతీష్, శ్రీనివాస్, వెంకటేష్,కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలి



**బెల్లంపల్లి,విశాలభారతి:** సార్వాత్రిక ఎన్నికల దృష్ట్యా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గురువారం రోజున సర్కిల్ ఆఫీస్ నందు సర్కిల్ పరిధిలో ఉన్న బెల్లంపల్లి టూటౌన్, తాళ్ళగురజాల మరియు,నెన్నెల్ పోలీస్ స్టేషన్ ల పరిధిలోని రౌడీ షీటర్స్ కు కౌన్సిలింగ్ ఇచ్చి రాబోయే ఎలక్షన్స్ లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు పాల్పడకుండా సత్ప్రవర్తన తో మెలగాలని వారికీ సూచిస్తూ ముందస్తు చర్యలో భాగంగా వారిని తహసీల్దార్ ముందు బైండ్ ఓవర్ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో సర్కిల్ ఎస్ఐ లు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ సంక్షేమ పథకాల పేరుతో

# ప్రజలను మోసం చేస్తుంది

- **సంజీవ రావు**
- **కాంగ్రెస్ పార్టీలో పలువురు గ్రామస్తులు చేరికలు**







**మేడ్చల్,విశాలభారతి:** మేడ్చల్ మండలం డబిల్ పూర్, లింగపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలను ప్రారంభించిన మండల అధ్యక్షుడు రమణారెడ్డి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ రావడం ఖాయమని రాబోయే ఎన్నికలలో లబ్ధి పొందేందుకు బీఆర్ఎస్ పార్టీ నేతలు దళిత బంధు, బీసీ బంధు గృహలక్ష్మి లాంటి సంక్షేమ పథకాలు మీకు రావాలంటే బిఆర్ఎస్ కండువా కప్పుకోవాలని ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలిచేది అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ పార్టీయేనని, గత రెండు దఫాలుగా అధికారంలో ఉండి అన్ని వర్గాలను నయవంచనకు గురి చేసిన ఘనత బీఆర్ఎస్ నేతలకే దక్కుతుందని అన్నారు. రాష్ట్ర ప్రజలకు గత పది సంవత్సరాలుగా పట్టిన పీడ వచ్చే ఎన్నికల్లో తిరుతుందన్నారు. మేడ్చల్ ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రిగా మల్లారెడ్డి అన్ని వర్గాల ప్రజలను నయవంచనకు గురి చేశారని వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని,డిసెంబర్ 9 న కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్థాడని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.500 లకే వంట గ్యాస్, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్క కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంట్ ఇస్తామని మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి తోటకూర వజ్రష్ యాదవ్ ని రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. స్థానికులకు చెందాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఎక్కడో ఉండే వాళ్లకు పంపిణీ చేసి నమ్ముకున్న వాళ్ళను ముంచిన ఘనత మల్లారెడ్డి కే దక్కుతుందని అన్నారు. ఆచరణకు సాధ్యం కానీ అనేక హామీలను గుప్పించి మరోసారి ప్రజలను మోసం చేయాలని మల్లారెడ్డి చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు. కార్యకర్తలందరూ సైనికుల్లాగా 30 రోజులు పనిచేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను గడప గడపకు విస్తృతంగా ప్రచారం చేయాలని, హస్తం గుర్తుకు ఓటు వేసి, మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే తోటకూర జంగయ్య యాదవ్ అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. అనంతరం పలువురు గ్రామస్తులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డబిల్ పూర్ గ్రామ అధ్యక్షుడు సంజీవరావు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తల సమావేశలో ఈగ శ్వేతా రాజు సమక్షంలో ఆర్ జి కే కాలనీ కి చెందిన బీఆర్ఎస్,బిజెపి, టిడిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు దాదాపు 300 మందితో అట్టహాసంగా కాంగ్రెస్ పార్టీలో చేరారు.అనంతరం రాజీవ్ గృహకల్ప కాలనీ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఈగరాజు ముదిరాజ్ ,అహ్మద్ గూడ గ్రామ పరిధిలోని మాజీ వార్డ్ సభ్యులు లావణ్య మధుకర్ రెడ్డి,స్థానిక బీజేపీ నాయకు మాజీ బీసీ అధ్యక్షులు కే. శ్రీనివాస్ గౌడ్ తదితరులు స్వచ్ఛందంగా భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గోగుల సరిత వెంకటేష్, దమ్మాయి గూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముప్ప రామారావు,నాగారం పట్టణ అధ్యక్షుడు ముప్పు శ్రీనివాస్ రెడ్డి,దమ్మాయిగూడ పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్యామల శ్రీనివాస్ రెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు సుమేష్,ఎస్సి సెల్ అధ్యక్షుడు సిరిసిల్ల శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతురాజు రాములు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు కాలని ప్రజలు పాల్గొన్నారు.

# బీజేపీ ఆసిఫాబాద్ కేంద్రంలో నాయకుల సంబరాలు

**ఆసిఫాబాద్, విశాలభారతి:** భారతీయ జనతా పార్టీ అసిఫాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా అజ్మేరా ఆత్మ రామ్ నాయక్ ని ఎమ్మెల్యే అభ్యర్థి గా ప్రకటించడం జరిగింది ఇందులో భాగంగా కార్యకర్తలు నాయకులు మిటయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి అజ్మేరా ఆత్మరాం నాయక్ గారిని ఘనంగా శాలువాతో సత్కరించారు అనంతరం టపాసులు కాల్చారు ఈ కార్యక్రమం లో మహిళ నాయకులు కొమరం వందన,రాధిక,సొల్లు లక్ష్మి,మండల అధ్యక్షుడు శ్రీదర్,నాయకులు విశాల్,సందీప్ రాథోడ్, జయరాజ్,సంతోష్,యువ నాయకులు పులి సంజీవ్,ప్రకాష్,తిరుపతి,జగన్, పేంటయ్య తదితరులు పాల్గొన్నారు.





# నామినేషన్ సమయంలో అభ్యర్థుల అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలి

- ఎన్నికల సంఘం సూచనలు తప్పకుండా పాటించాలి.
- నేటి నుంచి జిల్లాలో నామినేషన్ల స్వీకరణ ప్రారంభం.
- మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



**మేడ్చల్, విశాలభారతి:** తెలంగాణలో రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు సంబంధించి జిల్లా వ్యాప్తంగా నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభమవుతుందని.. నామినేషన్లకు సంబంధించిన అన్ని విషయాల్లో పోటీ చేసే అభ్యర్థులు అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఎన్నికల సంఘం సూచనలు తప్పకుండా పాటించాలని మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. గురువారం ఆయన కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు శుక్రవారం నోటిఫికేషన్ విడుదల కానుందని జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ నెల 3 నుండి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, 13 న నామినేషన్ల పరిశీలన, 15 న నామినేషన్ల ఉపసంహరణ అనంతరం అదే రోజు ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థుల జాబితా ప్రకటించబడుతుందని తెలిపారు. ఈ నెల 30 న పోలింగ్, డిసెంబర్ 3 న ఓట్ల లెక్కింపు ఉంటుందని అన్నారు. నామినేషన్లను ఈ నెల 3 నుండి 10 వరకు ఉదయం 11 గంటల నుండి మధ్యాన్నం 3 గంటల వరకు ఆయా నియోజక వర్గాలలోని రిటర్నింగ్ అధికారులు స్వీకరిస్తారని ఆయన తెలిపారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి ఎన్నికల కమిషన్ కొన్ని మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల నియమావళిని విడుదల చేసిందన్నారు. అభ్యర్థులు నామినేషన్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్ర త్తలను అందులో వివరంగా తెలియజేసినట్లు వెల్లడించారు. ఈ వివరాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలియచేస్తూ ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రతిపాదించే వ్యక్తులు లేనట్లయితే వారి నామినేషన్ తిరస్కరణకు గురవుతుందన్నారు. దీంతో పాటు అభ్యర్థికి ప్రతిపాదించే వ్యక్తు లకు అభ్యర్థి పోటీ చేస్తున్న శాసనసభ నియోజకవర్గంలో ఓటు హక్కు లేకపోయినా వారి ప్రతిపాదన చెల్లదని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఈ నిబంధనలు ఖచ్చితంగా పాటించాల్సిందిగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ సూచించారు...ఈ సందర్భంగా అందుకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు.

- ప్రతి రోజూ ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు ఉంటుంది. ఈ మేరకు రిటర్నింగ్ అధికారుల కార్యాలయాల్లో అభ్యర్థులు నామినేషన్లు సమర్పించాలి.
- నామినేషన్ వేసే అభ్యర్థి గుర్తింపు పొందిన జాతీయ, ప్రాంతీయ పార్టీకి చెందిన వారయినట్లయితే ఆ అభ్యర్థిని అదే నియోజకవర్గానికి చెందిన ఒక ఓటరు ప్రతిపాదిస్తే సరిపోతుంది. అలాగే గుర్తింపు పొందని పార్టీ నుంచి కానీ, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసేట్లయితే అదే నియోజకవర్గానికి చెందిన పది మంది ఓటర్లు ప్రతిపాదించాలి.
- ఓటు హక్కు ఉన్న నియోజకవర్గం నుంచి కాకుండా మరో స్థానం నుంచి పోటీ చేయాలనుకుంటే తనకు ఓటు హక్కు ఉన్నట్టు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి.
- ఒక్కో అభ్యర్థి ఒక్కో నియోజకవర్గం నుంచి గరిష్ఠంగా నాలుగు సెట్ల నామినేషన్ పత్రాలు దాఖలు చేయడానికి పూర్తి స్థాయిలో అవకాశం ఉంటుంది.
- శాసనసభ ఎన్నికలకు సంబంధించి ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థి పేరుతో మాత్రమేఖాతా ఉండాలి. అలాగే ఎన్నికల్లో ఖర్చు చేసే ప్రతి రూపాయి ఒక ఖాతా (అకౌంట్) నుంచే ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఈ విషయంలో ఎలాంటి పరిస్థి తుల్లో జాయింట్ అకౌంట్ తెరవడానికి అవకాశంలేదు. అభ్యర్థి ఒక్కరి పేరుతో మాత్రమే ఖాతా ఉండాలి.
- ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ కల్పించిన శాసనసభ నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులు తన ఎన్నికల ఖర్చును అధికారులకు పారదర్శకంగా అందచేయాల్సి ఉంటుంది. ఈ విషయంలో ఆర్థిక లావాదేవీలతో సంబంధం లేకుండా నామినేషన్ వేయడానికి కనీసం 24 గంటల ముందు ప్రారంభించిన నూతన బ్యాంకు ఖాతా నంబర్ను సమర్పించారు. అలాగే బ్యాంకు పేరు, బ్రాంచి చిరునామా తదితర వివరాలు స్పష్టంగా అందులో తెలియజేయాల్సి ఉంటుంది.
- ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ ఉన్న నియోజకవర్గాల్లో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా ఆయా వర్గాలకు చెందిన వారై ఉండాలి అందుకు సంబంధించి కుల ధ్రువీకరణ పత్రం సమర్పించాలి.
- ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన అభ్యర్థులు ప్రజాప్రాతినిధ్య చట్టం- 1951లోని సెక్షన్ 4, 5 ప్రకారం జనరల్ కేటగిరీ నియోజకవర్గాల నుంచి కూడా పోటీ చేయడానికి అవకాశం ఉంటుంది.
- శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు రూ.10 వేలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలి. అదే ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులయినట్లయితే రూ.5 వేలు సెక్యూ రిటీ డిపాజిట్ చెల్లించాలి.
- నామినేషన్ సమయంలో నోటరీ చేసిన అఫిడవిట్ సమర్పించాలి. అందులో అభ్యర్థి ఆస్తులు, అప్పులు, కేసులు వంటి అన్ని వివరాలూ తప్పకుండా పొందుపర్చాలి.
- నామినేషన్ సమయంలో రిటర్నింగ్ అధికారి అడిగే ఏ ధ్రువపత్రాన్నయినా సమర్పించలేని పక్షంలో వాటిని అందించేందుకు తుది గడువు వరకు సమయం ఉంటుంది.
- నామినేషన్లు సమర్పించేం సమయంలో రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వంద మీటర్ల పరిధిలోపు ఊరేగింపులకు అనుమతి ఉండదు. అలాగే 100 మీటర్ల దూరంలోకి 3 వాహనాలను మాత్రమే అనుమతిస్తారు.
- రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థితో పాటు నలుగురు మాత్రమే వెళ్లడానికి అనుమతి ఉంటుంది.
- నామినేషన్ పరిశీలించేటప్పుడు అభ్యర్థి, ఎలక్షన్ ఏజెంట్, అభ్యర్థిని ప్రతిపాదించిన వ్యక్తుల్లో ఒకరు, మరొక వ్యక్తి ఎవరైనా వెళ్లొచ్చు. అలాగే న్యాయవాదిని కూడా తీసుకెళ్ళేందుకు అనుమతి ఉంటుంది.
- అభ్యర్థుల నామినేషన్లను పరిశీలించే, అర్హత నిర్ణయించే అధికారం రిటర్నింగ్ అధికారికి మాత్రమే ఉంటుంది.
- జిల్లా వ్యాప్తంగా ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులకు సంబంధించి నేర చరిత్రను తప్పకుండా తెలియచేయాల్సి ఉంటుంది.
- ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థికి ఏదైనా పార్టీ వారి బీ-ఫారం అందచేస్తే ఆ పార్టీ అభ్యర్థిగా, లేనట్లయితే స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికల బరిలోకి ఉన్నట్లు పరిగణిస్తారు.
- అభ్యర్థి సమర్పించే అఫిడవిట్లో ఆస్తులు, అప్పులు, క్రిమినల్ కేసుల వంటి నేరచరిత్ర మొత్తాన్ని పేర్కొనాల్సి ఉంటుంది. నేరచరిత్రను ఆయా పార్టీలతోపాటు పోటీలోని అభ్యర్థులు పత్రికల్లో ప్రకటించాల్సి ఉంటుంది.
- స్వతంత్ర అభ్యర్థులయినట్లయితే వ్యక్తిగతంగా నేర చరిత్రను ప్రక టించాలి. అదే అఫిడవిట్ను జిల్లా ఎన్నికల అధికారి ఎన్నికల సంఘం వెబ్సైట్లో ఉంచడం జరుగుతుంది. దీనిలో వివరాలు సక్రమంగా లేనట్లయితే ఎవరైనా సదరు అభ్యర్థి ఎన్నికను న్యాయస్థానంలో సవాలు చేయడానికి అవకాశం ఉంటుంది.
- నామినేషన్లకు సంబంధించిన ఫారం-26 లోని ప్రతి గడిని సరైన సమా ధానంతో పూరించాల్సి ఉంటుంది. అందులో అడిగిన వివరాలు వర్తించకపోతే.. 'నాట్ అప్లికబుల్' అని తెలపాలి. అలా కాకుండా ఖాళీగా ఉంచినట్లయితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుంది.




# స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యానికి బాలుడి మృతి

- హయత్‌నగర్..కుంట్లూర్ లో దారుణం
- బాలుడి ప్రాణానికి ఖరీదు రూ.12 లక్షలు..!
- రేటు కట్టి చేతులు దులుపుకున్న స్కూల్ యాజమాన్యం
- యాజమాన్యం నిర్లక్ష్యంపై మండిపడుతున్న స్థానికులు



**హయత్ నగర్, విశాల భారతి:** హైదరాబాద్ శివారులోని హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం జరిగింది. స్కూల్ బస్సు డ్రైవర్‌నిర్లక్ష్యానికి ఓ మూడేళ్ల బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. అక్కను స్కూల్ బస్సు ఎక్కించేందుకు తల్లిదండ్రుల వెంట వెళ్లగా బాలుడిపై స్కూలు బస్సు దూసుకెళ్లడంతో స్పాట్‌లోనే చనిపోయాడు. హయత్ నగర్‌పోలీసుల వివరాల ప్రకారం.. కుంట్లూర్‌గ్రామంలోని గణేశ్ నగర్‌లో నివాసముంటున్న తన్నీరు శ్రీకాంత్ తన కూతురు నిషిక ను లక్ష్మారెడ్డి పాలెంలోని 'క్యాండోర్ షైన్' స్కూళ్లో చదివిస్తున్నాడు. గురువారం ఉదయం కూతురును స్కూల్‌బస్సు ఎక్కించేందుకు శ్రీకాంత్‌తండ్రి కుమార్‌మనువడు హర్షపవన్(3) ను తీసుకుని వెళ్లాడు. నిషికను బస్సు ఎక్కించిన తర్వాత.. హర్షపవన్‌తాతయ్య వెంట వెళ్తుండగా.. ప్రమాదవ శాత్తు బస్సుకింద పడిపోయాడు. బాలుడిని గమనించని డ్రైవర్ హర్షపవన్ పైనుంచి బస్సు ఎక్కించాడు. తల ఛిద్రమై బాలుడు స్పాట్‌లోనే చనిపోయాడు. వెంటనే స్థానికులు డ్రైవర్‌ను పట్టుకొని చితకబాదారు. బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని మండిపడ్డారు. బస్సు డ్రైవర్, అందులోని అటెండర్ పూర్తి నిర్లక్ష్యంగా ఉన్నారని ఆరోపించారు.

**చిన్నారి ప్రాణం ఖరీదు.. రూ.12 లక్షలు!**

అయితే సదరు క్యాండోర్‌షైన్‌స్కూల్ యాజమాన్యంపై నిర్లక్ష్యంపై స్థానికులు మండిపడుతున్నారు. గతంలోనూ స్కూల్‌లో ఇలాంటి సంఘటనలు జరిగాయని, అయినా వారి తీరు మారలేదని, ఓ పసి ప్రాయాన్ని ఛిదిమేసి తల్లిదండ్రులకు గుండెకోత మిగిల్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన తర్వాత కూడా సకాలంలో స్పందించకుండా.. స్థానిక పెద్దలు, పోలీసుల మధ్యవర్తిత్వంతో చిన్నారి ప్రాణానికి రూ. 12 లక్షల ఖరీదు కట్టారు. దళారులుగా వ్యవహరించి తమ కొడుకు ప్రాణాలకు వెల కట్టారని బోరున విలపించారు. ఇది చూసిన స్థానికులు నిలువునా ప్రాణం తీసి లెక్కలు కడుతున్నారని మండిపడ్డారు. ఇలాంటి స్కూల్‌యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు.

**గైడ్‌లైన్స్‌పాటించని స్కూల్ ను మూసేయాలి..**

మూడేళ్ల బాలుడు హర్ష పవన్‌మృతిని గురించి తెలుసుకున్న పలువురు విద్యార్థి, యువజన, రాజకీయ నాయకులు సంఘటనా స్థలాన్ని, స్కూల్‌పరిసరాలను పరిశీలించారు. నాలుగేండ్లుగా బిల్డింగ్‌కు కూడా పర్మిషన్‌లేకుండా, కండిషన్‌లేని బస్సులు, నిర్లక్ష్యంగా వ్యవహరించే డ్రైవర్లతో స్కూల్‌బస్సులు నడిపిస్తూ అమాయక ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. బాలుడి మృతికి కారణమైన క్యాండోర్‌షైన్‌స్కూల్ డ్రైవర్, యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, స్కూల్ పర్మిషన్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.